# తిమింగిల గిలం

ఏనిమిదిన్నరకు మేలుకునే ప్రయోజకులందరికీ తెల్లవారింది. ఈలపాటలు వచ్చిన వాళ్లంతా ఇంగ్లీషు, హిందీ మట్లలో అందుకు పూనుకుంటున్నారు. రానివాళ్లు గాత్రం పాడుతున్నారు. భగ్నహృదయులు బాధపడుతూ, కాఫీ తాగి, సిగరెట్టు కాలుస్తూ బెంగపెట్టుకుంటున్నారు. దగ్గర్లో రేడియో ఉన్నవాళ్లు బాధాకరమైన పాటలు వింటూ, వాటి సహాయం పుచ్చుకు మరీ బాధపడుతున్నారు. టింకు రంగారావు సినిమా పుస్తకాలు తిరగేస్తున్నాడు. భోజరాజు అద్దం ముందు రిహార్సల్స్ వేసుకొంటున్నాడు.

అప్పారావు అప్పు సంపాదించడానికి ఉపాయాలు ఆలోచిస్తున్నాడు.

అప్పారావు ఋణవంతుడు. ఆ కల్పవృక్షం మీద గురి, గౌరవం కలవాడు. లోకభ్రమణానికి అదే మూలాధారం అని నమ్మినవాడు. అన్యథాభావన లేనివాడు. తరచుగా ఉద్యోగాలు, అంతకన్న తరచుగా భోజనం చేసేవాడు కావటంవల్ల, అప్పరసలను—దేశవాళీ విదేశవాళీ కూడా, అగుదుగా కన్నెత్తి చూసేవాడు.

అప్పారావు అసలు పేరు తుకారాం. అతనికి ఎప్పుడూ అప్పులిచ్చే గోపాలం, మీసాలంవంటి ఆప్తమిత్రులు అప్పారావని పేరు పెట్టుకున్నారు. ఇదొక్కటనే కాదు, గోపాలం ఏ పేరు పెట్టి పిలిచినా తుకారాం పలుకుతాడు.

బేస అప్పుచేసి కాఫీ తాగేసి, అర్ధణా అరువుపెట్టి సిగరెట్టు తీసుకున్న తుకారాం, ఘాటుగా, గబగబా ఆలోచించి, రైకో అనుకున్నాడు. అనుకుని తిన్నగా గోపాలం ఇంటికి వచ్చాడు.

"హాలో! ఖులాసా?" అన్నాడు.

"లాభం లేదురా తుకారాం" అన్నాడు గోపాలం నవ్వుతూ.

"పోనీ హాలో. ఉత్త హాలో."

"ఉహుం. ఇవ్వనురా శోభనాద్రీ" అన్నాడు గోపాలం.

తుకారాం "హాలో ఖులాసా" అంటే ఐదు రూపాయలు అప్పు కావాలని తాత్పర్యం "ఉత్త హాలో" అంటే రెండే రెండు చాలు అన్నమాట.

"అర్జెంటు గోపాలం యమర్జెంటు. కాసిని మంచినీళ్లు, రెండు రూపాయలూ, ఓ సిగరెట్టు, నీ సైకిలూ ఓసారి కావాలి. రెండోదీ నాలుగోదీ కూడా సాయంత్రం యిచ్చేస్తా" అన్నాడు తుకారాం అర్జన్సీని అభినయిస్తూ.

"కుదరదప్పారావ్. ఒకటోదీ మూడోదీ నిక్షేపంలా పుచ్చుకో."

"ఊహూ! అక్కర్లేదు"

గోపాలం నవ్వి లోపలికెళ్ళాడు.

"నరసింహారావుకి రెండు రు॥లు ఋణం కావాలిట. వీలైతే కాసిని మంచినీళ్లుకూడా ఇవ్వమన్నాడు" అన్నాడు.

రాధ అలవాటుప్రకారం చిరాకుపడింది.

"ఇక్కడేం పాతిరుందా"

"అలాగా ఉందా.....ఎక్కడా?" అన్నాడు. గోపాలం చిరాకుపడ్డ రాధ ముఖంలో వచ్చే మనోహరమైన పరిణామాలను మహాశ్రద్ధగా గమనిస్తూ.

"నా నెత్తిమీద" అంది రాధ విసుగ్గా.

రాధకి 'తలితండ్రులు పెట్టని సొమ్ము'ల పైన గోపాలానికి చక్కని పూలచెండు కనబడింది. పసుపుఛాయ లీ నేకోల నుదురుమీద పెద్ద బొట్టులో లక్ష్మీకళ కనబడింది.

"పోనీలే. ఇవ్వద్దు. ఇవ్వనన్నావని... ఇవ్వవని ఊహు.....లేదని చెబుతా" అన్నాడు గోపాలం.

మంచినీళ్లు పట్టుకొచ్చి తుకారాంకి ఇచ్చి, "మాయింట్లో డబ్బు లేదుటోయ్" అన్నాడు యాదాలాపంగా.

"నువ్వు బలేవాడివే. ఇవాళ నువ్వు కాదంటే, ఏడాదిపొడుగునా నాకు దమ్మిడీ అప్పుపుట్టదు. దమ్మిడీ బాకీ తీర్చలేను తెలుసా?" అన్నాడు తుకారాం

"భేష్. అయితే అసలివ్వను"

"అలా కాదు. నువ్విప్పుడు ఇచ్చితీరాలి. సాయంత్రం మళ్ళా నేను ఈ అప్పు తీర్చితీరాలి. ఇంక అసలు ఎవణ్ణీ ఎన్నడూ అడగదలచుకోలేదు."

"ఆకాడికి ఇవాళ పుచ్చుకోకపోవడమే మంచిదిగా" అంటూ, వంటివేపు తొంగి చూసి, చెక్కురాసిచ్చాడు గోపాలం.

మామూలుగానే చెక్కుతో పాటు చీవాట్లు, పెళ్ళిచేసుకోరాదట్రా అని ఓ సలహా జతపరచి చేతులో పెట్టాడు.

చెక్కు చేతపట్టుకొని చీవాట్లు సలహాతో సహా చిల్లుజేబులో వేసుకొని బయల్దేరాడు తుకారాం.

గోపాలానికి అసలు సంగతి జ్ఞాపకం వచ్చింది. "ఓరే అప్పారావూ!...ఓయ్! షణ్ముగం! ఇలారా మాటమాట" అన్నాడు.

"త్వరగా చెప్పు. పోవాలి" అన్నాడు తుకారాం, తిరిగివచ్చి ఇంకో సిగరెట్టు తీసుకుంటూ.

"ఏంలేదు. నీకు పెళ్ళి. రేపే ప్రయాణం. మూటా ముల్లె ఉంటే సర్దుకో"

"అలాగా. శుభం. ఏవూరు?...అయినా నాకెందుకు లెద్దూ. సలహాలిచ్చే తెలివిలేదు, పనుంది వస్తా."

"అప్పారావ్. వెధవ్వేషాలెయ్యకు. నీకాక్కాదు చెప్పేది?"

"ఏమిటి?"

"పెళ్ళి"

"ఎవరికి?"

"నీకే..."


"ఏడిశావు...అయినా ఏవూరు?"

"మావూరే. మా చినమావగారి కూతురు"

"మీకు చినమావగారున్నారా. మీసాలరావుకికూడా ఉన్నారు. ఆయన చాలా మంచివాడు. క్రితంసారి ఈ ఊరొచ్చినపుడు...నువ్వు ఊళ్ళో లేవులే. అర్జెంటుగా ఐదు కావాలంటే సర్దాడు...బహు


15 జ్యూయల్సు

చేతిగయారం రు. 5



స్విస్ తయారీ. 15 జ్యూయల్సు అసలు చేతిగడియారం. 16 ఏళ్ల గ్యారంటీ. ధర రు. 5. పోస్టేజీ రు. 1/8 - అదనం.

JAI HIND WATCH Co.

P. B. 97 (A. P. W) AMRITSAR.

మంచివాడులే. తరవాత ఇస్తానంటే వద్దన్నాడు" అన్నాడు.

"వట్టి అపాప్రయోజకుడు" అని గట్టిగా విసుక్కున్నాడు గోపాలం.

"ఎవరూ ఆయనా?"

"ఛవ్!"

"ఇంకెవరు? మీ చినమావగారా?"

"ఛవ్. నువ్వే"

"నేనేమిటి?"

"అప్రామాణియావి"

"అవనా?"

"నీకు ప్రపంచంలో అప్పులు, అప్పులు ఇచ్చేవాళ్లుతప్ప మరొకటి కంటికానదు" అన్నాడు గోపాలం.

జరిగితే జ్వరం అంత సుఖంలేదు. దొరికితే అప్పులాంటి మంచి వస్తువులేదు. తుకారాం మనసారానమ్మిన మాట ఇది. అందుకని పకపక నవ్వాడు. విరగబడినవ్వాడు.

"హారినీ. ఇందుకా పనిమల్లె పిలిచావు. వస్తా పనుంది" అన్నాడు.

"అరె అదేమిటి నే చెప్పిన సంగతేం చేశావు... పెళ్ళిసంగతి?"

"పెళ్లా? ఎవరికిరోయ్" అన్నాడు తుకారాం హుషారుగా.

"పెంకెఘటమా." అని, ఆ పంథాలో కొంతసేపు ఉపన్యసించ సంకల్పించాడు గోపాలం. అంతలోకే, గోపాలం చినమావగారు జగన్నాథంగారు బజారునుంచి తిరిగి వచ్చాడు.

తుకారాంని ఆయనకి పరిచయం చేశాడు గోపాలం.

మాటా మంతీ ఆడినపుడు అప్పుల విషయం రాకుండా జాగ్రత్తపడ్డాడు. తుకారాంని బలవంతాన కుకేసి భోజనం పెట్టాడు.

"వస్తా పనుంది" అన్నాడు తుకారాం.

"చూడు సుబ్రహ్మణ్యం. నువ్వు ఇవాళ రాకపోయినా మహాబాగేకాని, రేపు మధ్యాహ్నం మీడింటికితప్పకుండా రా. మేమంతా ఊరెళ్తున్నాం. నీకు పది రూపాయలు అప్పిస్తాను" అన్నాడు గోపాలం రహస్యంగా.

"రైకో" అని వెళ్ళిపోయాడు తుకారాం.

* * *

"మీ సీతని ఈ అబ్బాయికిస్తే బావుంటుందండి. బహుమంచివాడు. అత్త ఆడపడుచుల పోరుండదు" అన్నాడు గోపాలం.

"అబ్బాయి దీపంలా ఉన్నాడు. ఓ సారి చూస్తే సరి" అన్నాడు జగన్నాథంగారు.

"శుభం రేపే ప్రయాణం" అన్నాడు గోపాలం.

వెంటనే, తుకారం కుహ వెతుక్కుంటూ వెళ్ళి శుభవార్త చెప్పాడు.

"వెయ్యినూట పదహార్లు కట్నం ఇస్తారు తెలుసా. మంచి, వ్యాపారం చేసుకుందువు. గాని ఈ మ్యాలు కుమాస్తా బెడద ఉండదు" అన్నాడు.

"అబ్బెబ్బే. మనం కట్నం చచ్చినా పుచ్చుకోం తెలుసా? ఓ పని చెయ్యమను. ఆ వేయ్యి. ఇంకోవెయ్యి కలిపి అప్పుగా ఇవ్వమను. కావలస్తే నోటు రాసిద్దాం" అన్నాడు.

"నువ్వు బొత్తిగా ఇలా అయితే ఎలా జలాలుద్దీన్" అన్నాడు గోపాలం లాలనగా.

* * *

సాయంకాలం దీపాలవేళ, రాధమ్మ పెరట్లో తులసికోటకి దీపం వెలిగిస్తూ ఉండగా గోపాలం వచ్చి గుమ్మం మీద కూర్చున్నాడు.

"షికారయిపోయిందా ఏమిటి...ముందు గుమ్మం దిగండి. పీటేసుకు కూర్చోండి" అంది రాధ.

"అది సరేలేకాని, మా శోభనాద్రికి పెళ్లి సంబంధం చూశాను" అన్నాడు గోపాలం.

"శోభనాద్రెవరండీ."

"అదే. వాడే గోవిందలాల్..."

"అతగాడెవరు?"

"అబ్బ. అప్పారావు...ఐ మీన్ తుకారాం" అన్నాడు గోపాలం చిరాగ్గా.

"బావుంది. మీ ముద్దు పేర్లన్నీ నాకెలా తెలుస్తాయి. సరే...వి పూరుట?"

"మా ఊరే. సీత....మా బాబాయి సరే అన్నారులే."

"మీకేం మతిగినాపోయిందా. వరహీనం కూడా. పైగా అది పరమగయ్యాళి. దాంతో ఇలాటివాడు వేగలేడు" అంది రాధ.

"అది గయ్యాళి అయితే వాడు మొండి తెలుసా. వాడి కిష్టంలేని సంగతి చెవి కెక్కించుకోడు...ఇక యోగ్యతంటావా. అందుకేం లోపంలేదు."

"నే నన్నదదికాదు. ఆ పెంకెఘటాన్ని భరించలేడని" అంది రాధ ముభావంగా.

"గోపాలం! ఏంచేస్తున్నావు?" అంటూ జగన్నాథంగారు పెరట్లో కొచ్చాడు.

"అదే సీత పెళ్ళి సంగతే మాట్లాడుకుంటున్నాం బాబాయ్. నీకు ఈ అబ్బాయి నచ్చినట్లేనా? మొహమాట పడకుసుమీ" అంది రాధ.

"నచ్చినట్టే అనుకో...కాని...."

"సందేహించకండి మావయ్యగారూ..." అన్నాడు గోపాలం మర్యాదకి.

"అంటే మరేంలేదుసుమీ. ఆ మీ పాలున్నాయి చూడు టిప్పుసుల్తానులాగా..."

"అబ్బే. అదాండి. ఇదివరకు అక్బరు పాదుషా పంథాలో పెంచాడు. మీసాలరావు ప్రభావంలెండి. దరిమిలా కృష్ణదేవరాయల ఫాషన్‌కి మార్చాడు. ఈ మధ్య నే ఎవరో చెబితే, ఇలా చేసుకున్నాడు. దానికేముందిలెండి..." అన్నాడు గోపాలం.

"మీకు వాళ్ల మీసాల పరిణామఘట్టాలు చరిత్ర కంతా ఉంటాయిగాని, ఇవాళ బాబాయికి సినిమా చూపిద్దామన్నమాట గుర్తులేదు కదూ" అంది రాధ.

"ఇప్పుడే పెళ్ళి గోడ లెందుకులే. ముందర ఐమీన్ సినిమాకేం తొందరలే ముందర పెళ్ళి సంగతి ఆలోచిద్దాం... రెండో సంగతేమిటండి మావయ్యగారూ?"

"అదే పిట్ట కొంచెం కూత ఘనమన్నట్టు ఆ పిల్లాడికి ఈడు తక్కువ అయిఉండి, అంతేకని మీసాలుంటే...మాశావూ నాకు సరిపడదు. ఇహ రెండోదేమిటంటావూ. అతనికి చొరవపాలు ఒఖరవ ఎక్కువనుకుంటా అంటే డబ్బుతో కూడిన లావాదేవీలలో..."

గోపాలం గుండె గతుక్కుమంది. గబుక్కున తమాయించుకున్నాడు.

"మిమ్మల్ని అప్పు అడిగాడనికదూ మీరు చెప్పేది?... నే నతనికి బాకీలెండి ఇందాక అతనికి ప్రాణావసరం వచ్చి అడిగాడు. చెక్కు ఇచ్చాను. సరే ఇవాళ బ్యాంకు లేదు గదా అని, అంత అవసరమైతే, మిమ్మల్ని అడగమన్నాను లెండి" అన్నాడు కంగారుగా.

"నా తలకాయిలా ఉంది మీ సమర్థింపు మీరూనూ" అంది రాధ చిరాగ్గా.

"అబ్బే. నేను తప్పట్టుకున్నా ననుకునేవ్. అతనికి మంచి ఆత్మవిశ్వాసం ఉంది. యోగ్యుడుకూడా. బజార్లో ఇందాక కనబడ్డాడులే. ఏదో మాటామంతీ ఆడుతూ ఉండగా అర్జున ప్రసక్తి వచ్చింది. 'ఆఁ దాం దుంపతెగా, కుటుంబం పోషించుకోలేని వాడుంటాడండీ, నా కుటుంబ సేను,




పోస్టేజీ అదనం. స్టాకు పరిమితంగా ఉంది.
విలాసం ఇంగ్లీషులో వ్రాయండి:
KASHMIRI SHAWL HOUSE,
Durgiana (A. P. W.) Amritsar.



రమేశ్ ఇంటికి
వెళ్లుటకు భయపడ్డాడు...
నా బట్టలను మాపుకొన్నాను, రామ్. మా అమ్మ నన్నిప్పుడు తిట్టుతుంది.
రమేశ్, నేను-కూడాతరచుగా బట్టలను మాపుకొంటుంటాను గాని మా అమ్మ నన్నెప్పుడూ తిట్టదు, రావోయ్.
రామ్ ఇంటివద్ద:
ఎందుకతనేడుస్తున్నాడు?
అతడింటికి వెళ్లుటకు భయపడుచున్నాడు, ఎందుకంటే అతదు తన బట్టలను మాపుకొన్నాడు.
రమేశ్ ఇంటివద్ద:
మళ్లీ మురికిగా ఇంటి కొచ్చావు! నిన్నింక యెప్పుడూ ఆటకు బైటకు వెళ్లనీయను!
ఈ బాలుని తిట్టకమ్మా - పిల్లలందరూ ఆడునప్పుడు మురికిగా నగుదురు.
ప్రతిరోజూ వాడి బట్టలను ఉతుకుటకు చెమట వోడుస్తున్నాను వాటిని బాదుతూ, అందుకవి చాలాత్వరగా చిరిగి పోతున్నవి.
అది నిజమే, బాదుట బట్టల పోగులను తెంచును మరి అందువల్లనే బట్టలుత్వరగా చిరిగి పోవును
బాదబడినబట్ట పెద్దదిగా చూపబడినది
కాని మీరు సన్‌లైట్ పబ్బుతో ఉతికినప్పుడు బట్టలను బాదనక్కర్లేదు దాని సమృద్ధయిన నురగమురికి వంతటిని సులభంగాతొలగించును, ఆవిధంగా మీ బట్టలు చాలాకాలము మన్నును కూడ.
అది నిజం! త్వరగా మరగను గలిగించు సన్‌లైట్ పబ్బు బట్టలను బాదకుండానే సరిగ్గా తెల్లగాను మరియు కాంతివంత ముగాను ఉతుకును. అంటే- బట్టలు చాలాకాలము మన్నును మరియు నాకు డబ్బు మిగులును.
SUNLIGHT SOAP
సన్‌లైట్ పబ్బు
భారతదేశంలో తయారుచేయబడినది
బట్టలు చాలకాలము మన్నునట్లు చేయును
S. 237-X52 TL

ఎన్నడూ దేనికీ లోటురానివ్వనూ, అంతగా అయితే అప్పయినా చేస్తాం అవటాం అన్నాడు...మంచి ధైర్యవంతుడే." అన్నాడు.

అది వేళాకోళమో నిజమో గోపాలానికి తెలియలేదు.

"అయుక్త నిజమేనండి అయినా లోకంలో అప్పు చెయ్యనివాడెవడున్నాడు ప్రపంచం అంతా అప్పుమీదే నడుస్తోంది. గవర్నమెంటు వాళ్లు జనం దగ్గిర, జనం గవర్నమెంటు దగ్గిరా అప్పు తీసుకుంటారు. అప్పు పంచభూతాలలో ఒకటి. పృధివ్యప్తేజోవాయ్వాకాశాలన్నారు" అన్నాడు గోపాలం వెకలిగా నవ్వుతూ.

రాధకి ఉవ్వెత్తున కోపం వచ్చింది. వెక్కిరించబోయినంతపనిచేసి, "చాల్లెండి. ఎవరన్నా వింటేనవ్విపోతారు" అని ఊరుకుంది.

రైలెక్కేముందు తుకారాంని చాటుకి పిలిచి పదిరూపాయల చేతిలో పెట్టాడు గోపాలం.

"అబ్బి. నువ్వు కాబోయే పెళ్ళికొడుకువి. రత్నమంటి పిల్లని చూడబోతున్నావు. కాబోయే మావగారు నీ వెంటే వస్తున్నాడు. ఒళ్లు దగ్గిరపెట్టుకుని బుద్ధిగా మసలుకో. నన్నుగాని, మా ఆవిణ్ణిగాని, ఆయన్నగాని, మరే ప్రాణినిగాని దమ్మిడీ అప్పు అడిగావో నీకూ నాకూ అంతే." అని హెచ్చరించాడు.

అది జేబులో పెట్టుకుంటూ ఉండగా, గోపాలానికి అలాంటివే మరో నాలుగు కనబడ్డాయి,

"ఎక్కడిదిరా అంతడబ్బు. నిన్న నేగా నన్నడిగావు?" అన్నాడు

"ఆ. ప్రయాణం చూడు. ఎందుకేనా ఉంటుందని నలుగుర్నీ అడిగి జతపరచుకొచ్చాను" అన్నాడు తుకారాం ఇకిలిస్తూ

పది ఉంచి మిగతాది తీసుకున్నాడు గోపాలం

రైలెక్కాకే కాని తుకారాంకి కాలు నిలవటం లేదు. స్టేషన్లో ఆగడం తడవు, రైలు దిగి నాలుగు పెట్టెలూ పరకాయించి చూసివస్తున్నాడు. ప్రతిచోటా ఎవడో ఒకడు తెలిసినవాడు కనబడుతునే ఉన్నాడు.

ఒక స్టేషన్లో గోపాలం రైలుదిగి సిగరెట్లు కొనడానికి వెళ్ళివస్తూ ఉండగా ఆ పక్కనే తుకారాం ఎవరితోటో గుసగుసలాడుతున్నాడు. "పెద్దనోటుంది. మార్చి తరవాత ఇస్తాగాని, ఓ రూపాయివ్వండి" అని వినబడింది.

"ఒరేయ్ అవతారం నువ్విలా రా రా? నీకెవ్వడు చెప్పింది" అని గదమాయించాడు గోపాలం.

రైల్లో కబుర్లూ ఆ పంథాలోనే సాగాయి వేరుసెనక్కాయల్నించి ఆటంబాంబు వరకూ ఏ సంగతి ఎవరు మాట్లాడినా అప్పుల మీదకి చర్చల్ని మళ్ళించేస్తున్నాడు తుకారాం. ఆపడానికి గోపాలంవల్ల కాలేదు. అణా బేడా అప్పుచేసిన లక్షాధికారుల కథలు, అప్పుల.గురించిన వింతలు విశేషాలు దానిమీద అనుభవజ్ఞుల సిద్ధాంతాలూ కొల్లలుగా, ఎడతెరిపి లేకుండా అనర్గళంగా వర్ణిస్తూన్నాడు. రాధకి నవ్వాగటం లేదు. జగన్నాథంగారికి ఊపిరాడటం లేదు.

"ఇదెక్కడి గోలోయ్ దేవుడా. వీడెక్కడి మనిషోయ్ భగవాన్లూ" అని ఊహూ తలక్రిందులై కర్తవ్యం నిర్ధారణ చేసుకోలేక తిప్పలుపడుతున్నాడు. గోపాలం దాదాపు ఆశవదిలేసుకున్నాడు.

ఒక స్టేషన్లో హుషారుగా దిగి షికారు కెళ్ళిన తుకారాం, ఐదునిమిషాల తరవాత బిక్కమొహం వేసుకొచ్చాడు.

'ఏం గిరాకీ' అన్నాడు గోపాలం నవ్వుతూ.

"హాలో ఖలాసా హాలో ఖలాసా" అని మూలిగాడు తుకారం. (అంటే పదిరూపాయలు పోయాయని భావం.)

గుడివాడ సంధి వచ్చేసింది. రైలు ఆగుతూ ఉండగా, ఎవర్నో చూసి ఎగిరి గంతేశాడు తుకారం.

గోపాలం అమాంతం వెంటబడి రెక్క దొరక పుచ్చుకున్నాడు.

"నీకేం మతిపోయిందా" అన్నాడు కోపంగా.

'లేదు పది' అని గొణుక్కున్నాడు తుకారాం.

కూలీలు చుట్టుముట్టారు. తుకారాంకి భయమేసింది. దర్జాకోసం గోపాలం తనని కూలి ఇమ్మంటాడేమోనని.

"జామా జెట్టీల్లా మేం ఉండగా మీరెందుకోయ్" అన్నాడు గంభీరంగా.

జగన్నాథం గారు ఛ ఛ అన్నాడు గబుక్కున.

కుర్రాడు లోకువైపోతాడని భయపడి గోపాలం బుకాయింపుకి సిద్ధపడ్డాడు.

"మీరూరుకోండి మామయ్యగారూ కాయకష్టం గౌరవం మీరింకా గ్రహించలేదు. మీకెందుకు మీరలా ఉండండి. చూస్తూ మీరక్కడ సామాను చూస్తూ ఉండండి. రాధ అవతలప్లాట్‌ఫారంమీద ఉంటుంది. నిమిషంలో మేంసామాను అవతలికి చేర్చేస్తాం" అన్నాడు. రాధవిస్తుపోయి, మర చెంబు, టిఫిన్ కారియరు పట్టుకు బ్రిడ్జి ఎక్కింది. గోపాలం ఉస్సూరుమంటూ, మోస్తున్నాడు. తుకారాం ఆయాసపడుతూ పరుగు పెడుతున్నాడు. అయినా కళ్ళు మాత్రం లేడికళ్ళలా నలువంకలా చూస్తూనే ఉన్నాయి. "ఆయన్నిగాని ఇంకెవ్వరినిగాని దమ్మిడి బదులడిగాలో చంపేస్తా" అని బెదరిస్తూ వచ్చాడు గోపాలం. రెండు ట్రిప్పులు అయ్యేసరికి ఓపిక తగ్గింది, జాగ్రత్త! అనిఓసారి, చంపేస్తాఅని ఓసారి స్పష్టంగా హెచ్చరికలు, బెదిరింపులు చేస్తూ వచ్చాడు. నాలుగో ట్రిప్పు అవుతూ ఉండగా, అంతసామాను తెచ్చినందుకు రాధమీద, పట్నంలో బోలెడు కొన్నందుకు మామగారి మీద విసుక్కున్నాడు. ఎదటివేపు నించి రైలొచ్చింది. బ్రిడ్జిమీద ఉండగా, గోపాలానికి, పరిగెడుతున్న తుకారాం కనబడ్డాడు గోపాలం బ్రిడ్జి దిగేసరికి ఇకిలిస్తూ, మురిసిపోతూ చకచకవచ్చేచాడు.

"ఏం చేశావు? ఎంత తెచ్చావు?" అన్నాడు గోపాలం ఆయాస పడుతూ.

"ఛ ఏం లేదే"

ఇద్దరూ కారోబుట్టా పట్టు మళ్ళా బయలుదేరారు. అటు వెళ్ళేసరికి గోపాలం బాల్యమిత్రుడు మీసాలరావు, అతని భార్య, రాధతో మాట్లాడుతున్నారు. మీసాలరావు గడ్డంకూడా దట్టంగా పెంచాడు. మొహం అసలు కనబడటంలేదు.

"ఏరోయ్! ఎపుడు రావటం" అన్నాడు గోపాలం.

"అదే మొన్న రైలుదిగాను. మా పెటి ప్లాటుఫారం చివర ఆగిందిలే. తాపీగా మజిలీలు చేస్తూ ఇవాళకి ఇక్కడికి చేరాను. ఏమిట్రా నీ బొంద. చవటప్రశ్నలూ నువ్వూను" అన్నాడు మీసాలరావు.

తుకారాం, గోపాలం వెనక దాగినట్టు నిల్చున్నాడు.

"వీడికి ఎంతిచ్చావురా?" అన్నాడు గోపాలం మీసాలం పకపక నవ్వాడు.

"ఐదు...వాడి దుంపతెగా మాట తోచని స్తేనా. నేనిక్కడే దిగుతున్నానని చెబితే వినిపించుకోడే. రైలు ఆగకుండానే


నాణ్యతకు ప్రసిద్ధి చెందినవి!

ఎస్. ఆర్. మిస్కి ఇంగువ, కర్పూరపు బిళ్లలు, స్పెషల్ జవ్వాదువత్తులు.

బాలకృష్ణా ఇండస్ట్రియల్ వర్క్సు.
మద్రాసు 13.
సేల్స్ ఆఫీసు:
27, స్ట్రాటన్ ముత్తయ్యముదలివీధి, మద్రాసు-1.

చూశాడు. అంతే ఆ చివరకొచ్చి 'అర్జంటు ఐదు' అంటూ తగులుకున్నాడు. ఇవ్వాళ వస్తావా...ఏరా అప్పారావు అంతేనా ?" అన్నాడు.

'పోయింటే' అన్నాడు తుకారాం.

* * *

పెళ్ళిచూపులు ఫలప్రదం కాలేదు. సీతకి తుకారాం వాటం నచ్చలేదు. అందుకోను, సుబ్బారావు అనే ఘటం ఒకటి—పెద్దసైజు 'ఋణ' ధ్రువం హాజరు కావడంతో తుకారాం హుషారు పట్టపగ్గాలు లేకుండా పోయింది. సంబంధం కుదరనందుకు గోపాలం చిన్నబుచ్చుకున్నాడు.

"బావుందండీ, దానికి నచ్చకపోతే మన మేం చేస్తాం" అంది రాధ.

"కావలస్తే ఓ పది రూపాయలు అప్పిస్తాను. ఏమనుకోవద్దను బావా" అంది సీత నవ్వుతూ.

రాధ మందలించింది..

నిజానికి తుకారాం ఈ విషయం అట్టే పట్టించుకోలేదు. ఫలితం చూచాయగా తెలియగానే, ఒక్క క్షణం తలవంచుకున్నాడు. "ఘటన ఉండాలిగదా. మా యిద్దరికీ ఋణానుబంధం లేదేమో" అన్నాడు మెల్లిగా.

"నీ ఋణం తగలేసిరి" అన్నాడు గోపాలం ఉప్పొంగే ఆశ్చర్యంతో, ఆనందంతో, ప్రేమతో, వాత్సల్యంతో.

* * *

పెళ్ళిచూపులకి పెద్దమనిషిగా వచ్చిన 'ఋణధ్రువం' సుబ్బారావుకీ, మహా ఋణవంతుడు, ఋణాశనుడు ఋణాఢ్యుడు అయిన అప్పారావనే తుకారాంకీ క్షణాల మీద స్నేహం కలిసిపోయింది. దృక్పథాలు ఏకీభవించాయి. ఒకరి ప్రతిభ నొకరు గుర్తించారు. అక్కడే చిక్కు. ఇద్దరికీ భయం పట్టుకుంది. ఎవరినెత్తిన ఎవరు చెయ్యిపెడతారా అని.

షికారు రమ్మన్నాడు సుబ్బారావు సరేనన్నాడు అప్పారావు.

పది నిముషాలలో ఋణఘణధ్వని చెలరేగింది. నా మాట వినంటే నా మాట వినమనుకున్నారు. బాబ్బాబు అని బతిమాలుకున్నారు. రేపటికి ఫిరాయించేస్తానని పరస్పరం హామీలు ఇచ్చుకున్నారు.

స్థానబలమే జయించింది. ఋణధ్రువమే సార్థకమైంది. అంటే సుబ్బారావే గెలిచాడు. అనగా అప్పారావు అనే తుకారాం, గుడివాడ సంధిలో మీసాలరావు దగ్గిర వడేసి పుచ్చుకున్న ఐదు రూపాయలూ సుబ్బారావుకి అప్పుగా సమర్పించుకున్నాడు. జీవితంలో తొలి పరాజయం అది.

సుబ్బారావుకి జీవితంలో తొలి మన విజయం అది. మురిసిపోయాడు. గర్వపడ్డాడు. తుకారాంమీద అభిమానం పెల్లుబికింది. గొప్ప ఊహ తట్టింది. మా యింటికి భోజనానికి రా అన్నాడు.

రైటో అన్నాడు తుకారాం. సుబ్బారావు అత్తగారు మాటామంతీ ఆడుతో ఊరూ పేరూ కనుక్కుంది.

భోజనానంతరం తుకారాంని సావిట్లో కూర్చోపెట్టి, లోపల అత్తగారితోనూ, భార్యతోనూ, మరదలితోనూ మాట్లాడి వచ్చాడు సుబ్బారావు.

* * *

పదినిముషాల తరువాత, సుబ్బారావు, అత్తగారూ సావిట్లోకి వచ్చి, తుకారాంకి పిల్లనిచ్చి పెళ్ళి చేస్తామన్నారు. ఇంకో క్షణం తరువాత, సుబ్బారావు తన మరదల్ని కేకేశాడు.

తుకారం ఓ క్షణం ఆలోచించి, అట్టే బెట్టు చెయ్యకుండానే 'రైటో సుబ్బారావ్' అనేశాడు.

* * *

రాత్రి ఎనిమిది గంటలకి తుకారాం గోపాలం ఉన్న ఇంటికి వెళ్ళాడు.

"పరారీ అయిపోయావనుకున్నా...దా" అని చేరదీశాడు గోపాలం.

దూరదృష్టి లోపించినందువల్ల తుకారాం జేబు గుట్టు బయట పెట్టింది.

"ఈ నోట కట్టేమిటిరా. ఇక్కడెవరు అప్పిచ్చారురా నీకు?" అన్నాడు గోపాలం ఆశ్చర్యపోతూ.

"కాబోయే అత్తగారులే. సుబ్బారావు మరదల్ని చేసుకుంటున్నా. కట్నం ఐదొందలు. టెంపరరీగా ఓ యాభై అప్పు తీసుకున్నాను." అన్నాడు తుకారాం సిగ్గు అభినయిస్తూ.

అప్రయత్నంగా గోపాలం ఆ నోట్లు లెక్కపెట్టాడు. "పాతికే ఉన్నాయేం?" అన్నాడు వెంటనే.

"ఓ పాతిక మాతోడల్లుడు సుబ్బారావు చేబదులు తీసుకున్నాడు" అన్నాడు తుకారాం.

"నువ్వెవరో కాని ఆసాధ్యుడివిరా" అన్నాడు గోపాలం కొయ్యబారిపోయి.

"దానికేముంది ఋణానుబంధం" అని ఛలోక్తి విసిరాడు తుకారాం.

"అబ్బే నీ సంగతి కాదులే" అన్నాడు గోపాలం. ★

